Dec '46

# అవును కావాలి

దేవునికి

పూజ కావాలి

పూజకు

మొక్క కావాలి

మొక్కకు

నీళ్లు కావాలి

నీటికి

బావి కావాలి

బావికి

గిలక కావాలి

గిలకకు

తాడు కావాలి

తాడుకు

బిందె కావాలి

బిందెకు

బాల కావాలి


బాలకు

"బాల" కావాలి

రచన : మున్నంగి

రాజగోపాలాచార్యులు

(అనంతపురం)

# ఆంధ్రప్రభ

## 1947-వ సం॥ క్యాలెండర్

ఒకనాడు దుర్నిరీక్ష్యమైనది ఆంధ్ర ప్రభ. తిరిగి ఒకనాటికి దుర్నిరీక్ష్యమైనది కాగలదు ఆంధ్ర ప్రభ. గత మహోజ్వల చరిత్రతో సరితూగగల భవితవ్యం కోసం వివిధ రంగాలలో కృషిచేసిన—కృషి చేస్తున్న—ఆంధ్ర ప్రముఖులు అనేకుల చిత్రాలతో కూడిన ఆకర్షణీయమైన క్యాలెండర్.

మధ్య మన ప్రధాని ప్రకాశంగారు, యిరువైపుల రంగా, పట్టాభి గార్లు, చుట్టూ యస్. రాధాక్రిష్ణ, బి. వి. నారాయణస్వామినాయుడు, అల్లాడి క్రిష్ణస్వామి, సి. ఆర్. రెడ్డి, శాంతి రామమూర్తి, పి. వి. రాజమన్నారు, శ్రీమతి రుక్మిణి లక్ష్మిపతి, చళ్లపిళ్ల వెంకటశాస్త్రి, చిత్తూరు వి. నాగయ్య, ద్వారం వెంకటస్వామినాయుడు, యస్. యన్. చామకూర్, బి. యస్. రెడ్డి, సి. కె. నాయుడు, మొదలగు మన అంధ్ర ప్రముఖుల చిత్రాలతో నాలుగు రంగులలో తెల్ల ఆర్టు కార్డు బోర్డు మీద రంగు ముద్రణలో మన రాజధానిలో పేరెన్నికగన్న బి. యన్. కె. ప్రెస్‌లో ముద్రింపబడి వెలువడుచున్నది. క్యాలెండరు పైభాగంలో అంధ్ర ఔన్నత్యాన్ని సూచించే అజంతా, నాగార్జునకొండ, హంపి, అమరావతి స్థూపాల చిత్రాలతో చుట్టూ చాలా అందమైన బార్డర్‌తోను క్యాలెండర్‌ను మరింత వన్నెకు తెచ్చింది.

ఆర్టు కార్డుబోర్డు చాలా స్వల్పంగా లభించినందువలన కొలది ప్రతులే ముద్రింపబడినవి. వంద క్యాలెండర్లు కావలసినవారు క్యాలెండరు ఒకటికి రూపాయ చొప్పున 25% మినహాయించి యీ క్రింది అడ్రసుకు వెంటనే సొమ్ము పంపవచ్చును.

యం. వెంకటక్రిష్ణ,

అంధ్రప్రభ ప్రతినిధి, రాజమండ్రి.

# బాల బహుమానాలు

**ఈ నెల లాటరీలో యీ దిగువ బాల చందాదారులకు బహుమానాలు వచ్చాయి. ఒక్కొక్కరికి 1 రూ॥ చొప్పున మని యార్డరు పంపబడును.**

—మేనేజరు.

**చందా నెం॥**

చందరాల నామేశ్వరరావు
టీచరు (రామాపురం) 583

మాస్టర్ ఇ. వి. ఆర్. శర్మ
(జంషెడ్‌పూర్) 921

పులవర్తి తరుణయ్యశెట్టి
(భీమునిపట్నం) 179

నాలి రత్నావతి (పెనుగొండ) 72

పచ్చిగోళ్ళ వెంకటేశ్వరరావు
(అమలాపురం) 446

ఏ. కృష్ణవేణి (నాగవరం
కడపజిల్లా) 717

ఏ.వి.ఆర్.కృష్ణారావు (ఆత్‌కూర్) 674

పుల్లంఖండం వెంకట. పురుషోత్తం
(మధిర, నైజాం) 262

టి. ఇందిరాకుమారి, విద్యోదయా
బాలకాపాఠశాల, మదరాసు 741

సుదర్శనమ్మ, ప్రైమరీస్కూలు,
ముశివెన్, హైదరాబాదు 527




# పిల్లలూ!

మంచి బాగా చేవ్రాత రాస్తే మంచి మార్కులు పరీక్షలో వస్తాయి. జాబ్‌కో ఫౌంట్ ఇంక్ తో రాస్తే ముత్యాల్లాంటి అక్షరాలు వస్తాయి. మీరు హిందూదేశములోని మంచి సిరానే వాడుచున్నారనుకుంటాను. స్వదేశీ సిరా వాడడమే మంచి అలవాటు.




## జాబ్‌కో ఫౌంట్ ఇంక్

ఇండియాలో మంచిది.

★

జయభారతం కంపెనీ

మదరాసు - బెంగుళూరు - ఎర్నాకులం.


# బడి పుట్టిన రోజున
# మెస్మరిజం!

రచన: పి. వి. రామచంద్రమూర్తి

ఆ వేళ మా బడి పుట్టినరోజు చేశారు. ఆటలూ, పాటలూ, డ్యాన్సులూ, నాటకాలూ, ఒకదాని తర్వాత ఒకటి జరిగేయి. మా మేష్టారు తెరముందుకొచ్చి, "ఇంక ప్రోగ్రాములో ఒక్కటే మిగిలింది. అదేమిటంటే, మెస్మరిజం" అని చెప్పి, లోపలకి వెళ్లిపోయారు.

మరో నిమిషానికి తెర ఎత్తేశారు. స్టేజిమీద, కళ్లు మూసుకుని ధ్యానంచేస్తూ ఒక యోగి కనపడ్డాడు. పొడుగాటి గడ్డం, విరబోసుకున్న జుట్టు, కనుబొమ్మల మధ్య పెద్ద కుంకంబొట్టు, మెడలో రుద్రాక్ష తావళం, కాషాయ వస్త్రాలు—ఇదీ అతగాడి వేషం. ఎంత ప్రయత్నించినా ఆ వేషం వేసిన మనిషి ఎవరో పోల్చుకోలేకపోయాం.

అతడు, 'జయ్, జగజ్జననీ, శంకరీ, శాంభవీ' అంటూ కళ్లు తెరిచి, నెమ్మదిగా లేచి, నిలబడ్డాడు. "ఆర్యులారా! ఈ రోజున నేను 'మెస్మరిజం' అనగా వశీకరణవిద్య చూపి మిమ్మల్ని ఆనందింపజేస్తాను. ఈ మహావిద్య శక్తిని ఉపాసించిన యోగులకుగాని లభించదు. నేను, హిమాలయ పర్వతాలలో ఒక సిద్ధుని వద్ద అనేకసంవత్సరాలు శుశ్రూష చేసి యీ విద్య సంపాదించగలిగేను. ఈ విద్యవల్ల ఎటువంటి వాళ్లనైనా ఇట్టే వశంచేసుకోవచ్చును. పాములవాడు నాగస్వరం పాడుతూ పామును ఎటు పడితే అటు ఆడించినట్లు, ఈ వశీకరణ యంత్రం చేతిలో ఉన్నవాడు ఎంత మొండిమనిషినైనా వశంచేసుకుని వాణ్ణి కుక్కలాగ తన వెనకాలే తిప్పుకోవచ్చును.




ఈ విధంగా లెక్చరిస్తోన్న వేషగాడి గొంతుకనుపట్టి, అతడెవరో నేను పోల్చుకోగలిగేను, కాని మా రంగడికిమాత్రం చెప్పలేదు. 'కనిపెట్టకలడో లేడో చూద్దా' అని ఊరుకున్నా.

వేషగాడు మళ్లీ మాట్లాడుతున్నాడు. "ఆర్యులారా, మీలో ఎవరైనా 'ఇతరులకు లొంగను' అనే ధైర్యం ఉన్నవాడు ఉంటే నావద్దకు రావచ్చును" అన్నాడు.

ఆ మాటలు విని మా రంగడు స్టేజి మీదకు వెళ్లి నిలబడ్డాడు. రంగడు ఉత్త మొండి ఘటం. టీచరు వీణ్ణి తిట్టి, కొట్టి, గోడ కుర్చీ వేయించాడుగాని లొంగ తీసుకోలేకపోయాడు.

"అబ్బాయ్, ధైర్యంగావచ్చి నిలబడ్డావుగాని ఇట్టే వశమైపోతావు సుమా! నీలాంటివాళ్లను ఎంతమందినో లొంగదీసేశాను" అన్నాడా వేషగాడు.

"సరే అలాగైతే!" అంటూ వేషగాడు తన అంగీ జేబులోంచి ఇత్తడి బరిణ ఒకటితీశాడు. అందులో ముగ్గులాగ తెల్లటిపొడుం

ఏదో ఉంది. ఆ పొడుంతో స్టేజి మీద పెద్ద అష్టదళపద్మం ఒకటి చిత్రించాడు.

"అబ్బాయ్, మళ్లీ చెబుతున్నాను వెళ్లిపో. లేకపోతే నాకు దాసుడవై పోయి, నా వెనక్కాలే తిరగవలసొస్తుంది." అని వేషగాడు రంగణ్ణి ఓమాటు మళ్లీ బెదరించి చూశాడు.

రంగడు, 'నాకేమీ భయం లేదు. నే నెంతమాత్రం లొంగను" అనేశాడు.

"అలైతే కాచుకో. ఒక్కమాటు నీ ఇష్టదైవాన్ని తలుచుకుని, యీ అష్టదళ పద్మంమీద బాసెనపట్టు వేసుకుని కూర్చో... ఆ అలాగే!......కళ్లు మూసుకుని ఒక్కమాటు ధ్యానం చెయ్యి. 'జయ్' అను."

"జయ్"

"జగజ్జననీ" అను.

"జగజ్జననీ"

"శాంభవీ, శాంకరీ"

"శాంభవీ, శాంకరీ"

"అంబకు నీమీద కరుణ కలిగిందోయ్. నా వశీకరణ విద్య నీకు చెప్పేస్తాను."

నిజమే అనుకున్నాడు రంగడు.

"అబ్బాయ్, చాలు. ఇంక లే. ఈ బరణిపుచ్చుకు నిలబడు. అందులోంచి కొంచెం పొడుం తీసి, నుదుటిమీదవిభూతిలాగ పెట్టుకో! రైట్! కేవలం బసవేశ్వరుడు లాగ ఉన్నావోయ్. ఇదుగో చూడు. ఈ సుద్దకణిక తీసుకుని పొడుగ్గా ఒకగీత గియ్యి. చాలా బాగా గీశావే! ఆ గీతమ్మటే నడు చెప్తాను."

రంగడు గీతమ్మటే లీవిగా నడిచాడు.

"అబ్బాయ్, నీ పేరెవరో చెప్పు."

"నాపేరు రంగశాయి"

"మిస్టర్ రంగశాయ్! నీవింక వెళ్లిపోవచ్చును."

"నన్ను వశం చేసుకుంటానన్నారు మరి? ఇంతేనా మీ శక్తి?" అన్నాడు రంగడు.

వేషగాడు "అహ్హాహ్హా!" అని నవ్వి! "ఆర్యులారా చూచినారా మెస్మరిజంలో ఉన్న విశేషం? ఈ పిల్లవాడు నా మెస్మరిజానికి లొంగిపోయి నే నాడించినట్లల్లా ఆడి, పలికించినట్లల్లా పలికేడు. అష్టదళ పద్మంమీద పీఠం వేసుకని కూచోమంటే కూచున్నాడు. ధ్యానం చెయ్యమంటే చేశాడు. అనమన్న మాటలన్నీ అన్నాడు. నా బరణి పుచ్చుకోమంటే పుచ్చుకున్నాడు. నిలబడమంటే నిలబడ్డాడు. సుద్దతో గీత గియ్యమంటే గీశాడు. ఆ గీతమీద నుంచి నడవమంటే నడిచాడు. ఇన్నివిధాల నేను చెప్పినట్లుచేసి, పలికించినదల్లా పలికి చివరికి 'నన్ను వశం చేసుకోలేదే?' అని అడుగుతున్నాడు. అహ్హాహ్హా! మెస్మరిజంలోఉన్న గమ్మత్తే ఇది. వశమై పోయికూడా, వశమై పోయినట్లు తెలుసుకోలేరు" అంటూ వేషగాడు, మళ్ళీ లెక్చరిచ్చి, స్టేజిమీంచి, పక్కకి నడిచిపోతున్నాడు. మేమంతా చప్పట్లు కొట్టేం. ఇంకా ముందెప్పుడో మెస్మరిజం చేస్తాడని అనుకుంటోన్న రంగడికి, జరిగినమోసం తెలిసింది.

"ఇదిటయ్యా, నీ మెస్మరిజం!" అంటూ రంగడు స్టేజిమీంచి వెళ్ళిపోతూన్న వేషగాడి జుట్టు పట్టుకున్నాడు. వేషగాడి విగ్గు ఊడి రంగడి చేతిలోకి వచ్చింది. వేషగాడు నవ్వుతో వెనక్కితిరిగి తన గడ్డంగూడా లాగేసుకున్నాడు. తనమీద మెస్మరిజం చేసినవాడు తన బావే అని రంగడికి అప్పుడుగాని తెలియలేదు. మేమంతా మళ్ళీ చప్పట్లు కొట్టేం. తెర దింపేశారు.

## ఇంగ్లాండు - స్కాట్లాండు దీవులు



[illegible]

రచన: వి. మీరాబాయి (మద్రాసు)

# కొంటె కిష్టయ్య

## కృష్ణుడి వేషం

రచన:
డి. ధనంజయ, 3-వ ఫారం.
డి. తిమ్మేశ్వరరావు, 1-వ ఫారం,
తణుకు.

కొంటె కిష్టయ్యా స్నేహితులూ ఒక రోజున కృష్ణలీలలు సినీమా చూశారు. కిష్టయ్యకి శ్రీకృష్ణుడయిపోవా లనిపించింది. తర్వాత రోజున స్నేహితులతో కలసి వేషం వెయ్యడం ప్రారంభించాడు. వాళ్లనాన్న జరీకండువా తెచ్చి పంచెకట్టాడు. బజారులో అణా పెట్టి వెదురుతో చేసిన పిల్లనగ్రోవికొన్నాడు. నెత్తిమీద టోపీ పెట్టి నెమిలిఈక గుచ్చాడు. అంతే, కిష్టయ్య బాలకృష్ణుడయి పోయాడు.

కిష్టయ్య, స్నేహితులతో మొట్టమొదట సుబ్బమ్మ యింటికి వెళ్లాడు. మెల్లగా వంటయింట్లోకి వెళ్లి కుండలో పాలు తాగటం మొదలెట్టాడు. సుబ్బమ్మ కాలవ నుంచి వచ్చిచూసి చీపురుకట్ట తీసుకువచ్చింది. 'ఏంరా దొంగ వెధవా, యిదేంపని' అంది.

'నే క్రిష్ణుడినే ఓసుబ్బమ్మా.
నువు గోపికవే ఓ సుబమ్మా'

అని కిష్టయ్య పాడాడు. సుబ్బమ్మ చీపురుతో ఒకటి వేసింది. కిష్టయ్యకి చుర్రుమంది.

వెన్నదొంగనే
ఓసుబ్బమ్మా,
నువు పూతకివే సుబ్బమ్మా

అంటూ కిష్టయ్య కరవబోయాడు.

'చీపురు దెబ్బలు కావాలా -
వీపుని చితకా కొట్టాలా'

అంటూ సుబ్బమ్మ పచ్చడి బండ విసిరింది. కిష్టయ్య గబుక్కుని తప్పుకున్నాడు. బండ తగిలి పాలకుండ బద్దలయింది.

అక్కణ్ణుంచి కిష్టయ్యా స్నేహితులు నవ్వుకుంటూ వేపకాయల వెంకయ్యగారి మామిడి తోటలోకి వెళ్లారు. అయిదారుగురు



"వెన్నదొంగనే ఓ సుబ్బమ్మా - నువ్వు పూతకివే ఓ సుబ్బమ్మా"

ఒక్కొక్క చెట్టు ఎక్కి పళ్లుకోసి తినడం ప్రారంభించారు. వెంకయ్య కర్రపుచ్చుకుని కుంటు కుంటూవచ్చి 'దిగండి కోతివెధవల్లారా, బుర్ర రాం రాం చేస్తాను.' అన్నాడు.

'చెట్టుమీద కృష్ణుడినిరా -
నీచేతికి దొరకనురా -
పళ్లిస్తే పుణ్యంరా -
నిజంనే దేవుణ్ణిరా!'

అని కిష్టయ్య పాడాడు. వెంకయ్య కళ్లపైకి విసిరాడు. ఒక్కొక్కడే ఒక్కొక్క పండుకోసి వెంకయ్య మీదకు విసిరారు.

'నేనే బాలకిష్టుడినిరా -
నువ్వే క్రూర కంసుడివిరా -
నేనే రోలు కృష్ణుడినిరా -
నువ్వే కాళీయాహివిరా.'

అంటూ కిష్టయ్య పాడాడు.

'బాబోయ్. మిమ్మల్ని ఏం చెయ్యను. పళ్లుపెట్టి కొట్టకండి.

మీకు కావల్సినవి తీసుకుని వెళ్ళి పొండి' అని వెంకయ్య మొర పెట్టుకున్నాడు.


అక్కణ్ణుంచి బయలుదేరి కిష్టయ్యా స్నేహితులూ వస్తోంటే పెరుగు అమ్మే గొల్లది కనపడింది. దానిచుట్టూచేరి వీళ్లు అల్లరి మొద లెట్టారు. కిష్టయ్య పాడడం మొద లెట్టాడు.

'చల్లానమ్మే గొల్లభామా -
మధురానగరం గొల్లభామా
ద్వారకలో కృష్ణుడినే -
తీరికగా కూర్చోవే -
కమ్మని పెరుగూ నాకియ్యవే-
తియ్యనిముద్దులునాకియ్యవే.'

అని, గొల్లది ఏం చెయ్యలేక దిక్కులు చూస్తోంది. ఇంతలోకీ కిష్టయ్య నాన్న అలా వెళుతూ చూసి కిష్టయ్యని రెండు లెంప కాయలు కొట్టాడు. ఏడుస్తూ కిష్టయ్యా స్నేహితులూ అక్క ణ్ణుంచి వెళ్ళిపోయారు.

'కృష్ణుడి వేషం వేశాడు -
పాలకుండ పగలగొట్టాడు -
మామిడిపళ్ళు దోచాడు -
లెంపకాయలూ తిన్నాడు.'

అంటూ స్నేహితులు పాడారు. ఆనాటినుంచీ కిష్టయ్యమళ్లీ కృష్ణుడివేషం వెయ్యలేదు. లెంప కాయల మహత్యం అంటే తెలుసునా ?



పోలికలు

# కావాలి కదూ?

అందానికి జుట్టు

ముఖానికి బొట్టు

నీడకి చెట్టు

అల్లుడికి బెట్టు

ముద్దుకి తిట్టు

పెంకికి మొట్టు

మేడకి మెట్టు

శెట్టికి కొట్టు

టిఫిన్‌కి అట్టు

హుషాకి జట్టు

ఆవుకి చిట్టు

సున్నానికి చుట్టు

చెరువుకి గట్టు

సాలీడుకి పట్టు

సంఘానికి కట్టు

కావాలి కదూ

రచన : కట్టా సరోజనీదేవి
(భీమవరం)

## బొంబాయిలో పిల్లల మహాసభ

బొంబాయిలో పిల్లల మంచినిగురించి పనిచేసే ఒక పెద్ద సంఘంవుంది. దీనిలో మన హిందూదేశంలో వున్న పిల్లలు అందరూ చేరివున్నారు. ఈ సంఘం యొక్క రెండవ వార్షికోత్సవము యీ డిశెంబరు నెల ఆఖరు వారములో బొంబాయిలో జరుగుతుంది. బొంబాయి ప్రభుత్వపు ప్రధాన మంత్రియగు శ్రీ బి. జి. ఖేర్ గారు యీ వార్షికోత్సవం ప్రారంభిస్తారు.

ఇతర వివరాలు కావలిస్తే యీ దిగువ వారికి వ్రాయండి. వీలఇతే మీరు వెళ్లండి.

GENERAL SECRETARY
Balkan - Ji - Bari - The All India Children's Association,
16, Apollo Street, Fort - Bombay.


## బాల

ఎడ్వర్‌టైజ్‌మెంట్ల రేట్లు :

| | | |
|---|---|---|
| ఇన్‌సైడ్ ఫుల్ పేజీ | రు. | 50 |
| ,, ఆఫ్ పేజీ | .... | 30 |
| 2 రేపర్, 3 రేపర్ | .... | 75 |
| కడపటి కవర్ (డబుల్‌కలర్) | .... | 120 |

మేనేజర్ :
బాల
20, సుందరేశ్వర్ వీధి,
మైలాపూర్, మదరాస్–4.

# బాలలకు నర్తనశాల



కోటరత్నం

డిసెంబరు 1 వ తేదీని మదరాసు మైలాపూరు కేసరీస్కూలు భవనంలో నర్తనశాల ప్రారంభోత్సవం జరిగింది. ఆ ఉత్సవానికి చిత్తూరు నాగయ్యగారు అధ్యక్షత వహించారు. నర్తన బాలలు నాట్య ప్రదర్శనం చేశారు. "నర్తనశాల" అభివృద్ధికి గాను శ్రీ నాగయ్యగారు రూ. 1,116 లు విరాళము ఇచ్చారు.

ఈ నర్తన శాలలో నాట్యంచెప్పే గురువుగారు, భరత నాట్యంలో పేరు పొందిన శ్రీ జగన్నాధ శర్మగారు.

నర్తన బాలలు



పేకుమళ్ల కృష్ణ




పేకుమళ్ల జానకి

# వదిన - మరదలు



కుక్కడపు సత్యవతి - పెనుగొండ వసంతరత్నావతి

# మా నాగపూర్ చిట్టి ప్రతినిధి



చి॥ గాదేపల్లి రత్నం


# గొలుసు మాటలు

రచన : డాక్టర్ ఎస్. అమ్మన్న పంతులు (కాకినాడ)

భీష్మ భీష్మ
ఏమి భీష్మ ?
భారత భీష్మ
ఏమి భారత ?
విద్యా భారత
ఏమి విద్య ?
సంప త్విద్య
ఏమి సంపద ?
గుణ సంపద
ఏమి గుణ ?
కీర్తి గుణ
ఏమి కీర్తి ?
జగ త్కీర్తి
ఏమి జగత్ ?

కాంతి జగత్
ఏమి కాంతి ?
దేహకాంతి
ఏమి దేహం
మానవ దేహం
ఏమి మానవ ?
మోహన మానవ
ఏమి మోహన ?
మదన మోహన
ఏమి మదన ?
మాళవ్యా మదన ?
ఏమి మాళవ్యా
మదన మోహన
మాలవ్య

**ఏమవుతారు ?** నవంబరు "బాల" లో, లోపలి అట్టమీద అబ్బాయీ - అమ్మాయీ ఏమవుతారు - అన్న ప్రశ్నకు జవాబు : వారిద్దరూ ఒకరే. ఆ అబ్బాయి అమ్మాయివేషం వేసుకొని ఫోటో తీయించుకున్నాడు. అబ్బాయి పేరు చి॥ దురిశేటి బాబు (ఛోటా డాక్టర్).



# ఇది చెప్పుకో చూద్దాం???

## డిసెంబరు నెల ప్రశ్నలు

### I—విచిత్ర గణితము

| | | | | |
|---|---|---|---|---|
| — | — | — | — | — |
| 10 | 8 | 6 | 4 | 2 |
| 11 | 13 | 15 | 17 | 19 |
| — | — | — | — | — |
| 42 | 42 | 42 | 42 | 42 |

ఈపైన గీతలువున్న స్థలములలో 1 మొదగు 20 అంకెల లోపుగావున్న అంకెలనే వాడుతూ, వేసిన అంకె మళ్ళీ వేయకుండా, వరుసల మొత్తము 42 వచ్చునట్లు చేయగలరా? కొన్ని అంకెలు అప్పుడే ఇయ్యబడినవి. అవి మళ్ళీ వాడకూడదు.

### II—అక్షరమాల

నేను ఏడు అక్షరాల సంగీత పాటకుడ్ని

1, 2, 3—జలతారు

3, 2, 4—గొప్పతనము

6, 2—ఒడ్డు

5, 6—నడుపు

5, 7—కార్యము

4, 3, 7—భర్తయొక్క

నేనెవరు?

# నవంబరు ప్రశ్నలకు జవాబులు

## I—అంకెల గదులు

| | | | | |
|---|---|---|---|---|
| **1** | **3** | **2** | **3** | **1** |
| **3** | **2** | **1** | **2** | **3** |
| **2** | **1** | **2** | **3** | **1** |
| **3** | **2** | **3** | **1** | **2** |
| **1** | **3** | **1** | **2** | **1** |

## II—చిన్న వస్తువు, వింత వస్తువు

1. దోమనోటికన్నా చిన్నవస్తువు దోమ తినే ఆహారం.

2. తను తానే మ్రింగి చివరకు మాయమయేది కొవ్వొత్తి లేక హారతి కర్పూరం.

[ఈ పై ప్రశ్నలకు సరియైన సమాధానములు పంపినవారు :—


అనంతపురం : జి. రామనాథశర్మ, రొ. ప్రభాకర్, కె. సత్యరంగారావు ; అనకాపల్లి: **తా.** సూర్యారావు, కె. కోదండరామారావు ; అవనిగడ్డ : వే. రాజ్యలక్ష్మి ; బెజవాడ : డి. సంకర్షణ **రావు**, ఎ. మాణిక్యమూర్తి, జె. ఎస్. ప్రకాష్ ; బందరు : ల. వెం. ప్రభాకరశర్మ, వి. రామ **కోటయ్య**, పి. రాంబాబు, టి. బి. శంకరసింగ్, చి. సీతారామయ్య, వం. అనసూయాదేవి, **మా.** ఇందిరాదేవి ; బళ్లారి : డి. ఎల్. సత్యవతి ; బొబ్బిలి : మం. వెం. పద్మావతి, తా. వెం. **ఉమాదేవి**, తా. కామశాస్త్రి ; భద్రాచలం : ఎమ్. రాములు ; బాపట్ల: ఆ. రమేశచంద్రదత్తు ; బరంపురం: పి. దివాకరరావు, పు. కాళిదాసు, మో. జానకిరాం; ఛత్రపురం: సి. పి. రవణయ్య; **చోడవరం** : డి. సుబ్బారావు ; ధవళేశ్వరం : ఇ. శివసుందరరావు, ఎస్, గంగాధరరావు ; **ఏలూరు** : వ. సుశీల, వి. ఆర్, భాస్కర్, వ. వెంకటేశ్వరరావు, ఎన్. రామావతారం, గ్రం. రామచంద్రరావు ; గుంటూరు : ఆ. శ్రీరామమూర్తి, త. గోపీచందు, దూ. మల్లిఖార్జున **రావు**, ఎమ్. పాండురంగారావు, వి. రాజేంద్రకుమారి, వై. కృష్ణమూర్తి, టి. జగన్నాధ

రావు, డి. సీతాదేవి, మో. వెంకటేశ్వర్లు ; గుడివాడ : కా. సుమిత్ర, కె. రాజకామేశ్వరి కా. శశిప్రసాదశివరావు, కా. పద్మావతి, కె. ఎల్. పి. అర్జునరావు, కె. ఎ. శ్రీధరమూర్తి ; గురుజాల : పి. కమలాభవాని ; గూడవల్లి : గు. భాస్కరరావు ; హిందూపురం : ఎమ్. వి. విజయభారతీదేవి, ఎన్. పాండురంగయ్య ; ఖార్గపురం : "చిట్టి-బాల" సోదరులు ; కాకినాడ : పి. వి. ఎస్. పి. రంగారావు, స. కృష్ణమూర్తి, బం. కృష్ణమూర్తి, భో. విశ్వేశ్వరరావు ; కడప : ఎన్. పి. స్వామినాయుడు, ఎన్. సుబ్బారెడ్డి, రాయలసీమ 'బాల' మిత్ర అమెచూర్సు; కదిరీనాధుని కోట : ఎస్. లక్ష్మీనరసింహశర్మ ; కొవ్వూరు: వె. వేణుగోపాలరావు, తు. వెంకటరావు, కో. రామకృష్ణారావు ; కావలి : ఎమ్. రాధాక్రిష్ణన్ ; లక్ష్మీనర్సాపురం : అ. సత్యనారాయణరావు ; మద్రాసు : వే. వె. సూర్యనారాయణమూర్తి, వే. సుబ్రహ్మణ్యం, కె. శివప్రసాద్, ఐ. జానకిరావు, టి. లలిత, కె. సీతారాంపంతులు, ఎన్. వి. లీలాప్రసాద్, పి. భానుమూర్తి, పి. వి. వేణుగోపాలన్, పం. నాగేశ్వరరావు ; మడకసిరా : ఎ. రత్నయ్య ; మూర్తేరు: శ్రీ సీతారామశాస్త్రి ; మరికల్ : కె. బాలప్ప ; నర్సాపురం : త. వరలక్ష్మి ; నూజవీడు : వై. కృష్ణారావు, వై. కిష్టలాల్ ; నల్లజర్ల: పి. జానకి ; ఒంగోలు : ఎమ్. రామసుందరం ; పేరాల : రా. వెం. కా. అమ్మన్నరాజా ; పండిత విల్లూరు : చి. సూర్యనారాయణ, వె. వెంకట్రావు ; పుంగనూరు : సి. ప్రభాకరరావు ; రాజమండి : దా. వెం. రమణారావు, క. వెం. సుబ్రహ్మణ్యం, కె. వి. వి. విశ్వేశ్వరరావు, దా. సంకర్షణరావు, ఉషా సుందరి వి. గోపాలకృష్ణారావు, టి. బాబ్జి, పం. సుబ్రహ్మణ్యం, కె. ఎస్. స్వామి, పి. కామేశ్వరి, కొ. నాశ్వనాధం ; రేపల్లె : చి. వెంకటాచలపతి ; రుస్తుంబాదా : మ. తా. రా. సూర్యనారాయణశర్మ ; రామచంద్రపురం : నం. మాణిక్యాంబ ; సాలూరు : లా. కృష్ణవేణి ; తెనాలి : గ. రాధాకృష్ణమూర్తి, కా. వెంకట్రావు, వ. భావన్నారాయణ ; తాటికొండ : టి. వి. సీతారామయ్య, తణుకు : శ్రీ రామకృష్ణారావు, తా. రాజగోపాలరావు ; తుని : ఐ. శ్రీరామమూర్తి ; తిరుపతి : పి. సుదర్శనం ; ఉంగుటూరు : గు. వెం. మాధవరావు, కేశవరావు ; విశాఖపట్నం : ఎమ్. పాండురంగ, అ. లక్ష్మీనారాయణమూర్తి, ఆర్. సూర్యనారాయణ, మ. నానాజీరావు, డి. వెంకటరావు, వి. సత్యనారాయణమూర్తి, పు. శ్యామలరావు ; విజయనగరం : మో. కమలాంబ, సూ. మీనాక్షి, మై. పంకజం, ఎస్. రాధామణి, శ్రీ కృష్ణారావు, ఎస్. వెంకటరత్నం, ఎస్. నారాయణరావు, సూ. చిన అప్పలరాజు, జె. రామసూర్యం, జి. వెం. సూర్యం, సూ. సత్యనారాయణమూర్తి ; ఊరిపేరు లేదు : ఎ. పి. సారధి, కె. కోటీశ్వరరావు, కె. మధుసూదనరావు, టి. బి. హీరామాన్‌సింగ్, డి. సూర్యమాణిక్యాలరావు, పే. ప్రకాశరావు.

48-వ పేజీలోని పొడుపుకథలకు జవాబులు :

1. చెప్పులు, 2. కందిరీగ, 3. మొక్కజొన్న కంకి,

4. రొట్టె, 5. చీపురుకట్ట.



# ఆలిండియా రేడియో

## పిల్లల తెలుగు ప్రోగ్రాముల వివరాలు

[211 మీటర్లు, 31.36 మీటర్లమీదా వినొచ్చు.]

[మధ్యాహ్నం 2-15 నుంచి 3 వరకు]

### 1-వ తేదీ ఆదివారం:

రారె చిన్ని పిల్లలార - పిలుపుపాట; ఉత్తరాలసంచీ; నా పడవ - పాట; సిండరిల్లా - నాటిక; పుట్టినరోజులు; కథ బోజరాజు - నాటిక; పొడుపు కథలు, పాటలు; పోదామా.

### 8-వ తేదీ ఆదివారం:

రారె చిన్ని పిల్లలార - పిలుపుపాట; ఉత్తరాలసంచీ; తెనుగుతల్లి - పాట; తెనుగుజండా - నాటిక; పుట్టినరోజులు; రంగుల రామచిలుక - నాటిక; మీ కథలు, పాటలు; పోదామా.

### 15-వ తేదీ ఆదివారం:

రారె చిన్ని పిల్లలార - పిలుపుపాట; ఉత్తరాలసంచీ; జీవక - నాటిక; పుట్టినరోజులు; చలిపిడుగు - కథ; చిక్కుప్రశ్న; గొల్లభామ—పాటకథ; మీ కథలు, పాటలు; పోదామా.

### 22-వ తేదీ ఆదివారం:

రారె చిన్ని పిల్లలార - పిలుపుపాట; పుత్తరాలసంచీ; స్థూలకాయుడు-నాటిక; పుట్టినరోజులు; శాంతాక్లాస్-తాతయ్య; కథలు, నాటికలు; పోదామా.

### 29-వ తేదీ ఆదివారం:

రారె చిన్ని పిల్లలార - పిలుపుపాట; ఉత్తరాలసంచీ; పూలోయి చామంతి పూలు - నాటిక; పుట్టినరోజులు; తమాషాలగుత్తి - రూపకం; పాటలు, కథలు; పోదామా.

Edited and Published by N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore, Madras. Printed by B. Nagi Reddy at B. N. K. Press, 37, Acharappan St., G. T. Madras.

# BALA

## BHOGI SPECIAL NUMBER

JANUARY 1946

A Bumper Colourful Number in print

**Price Re. 1 per copy**

FREE TO SUBSCRIBERS

**AGENTS** . . . . . .

Our Agents are advised to Book their orders in advance for obvious reasons, to avoid disappointment.

**ADVERTISERS** . . .

Advertisers are requested to reserve space early as only a limited number of pages are alloted for them.

**ADVERTISEMENT RATES**


FULL PAGE Rs. **75** Ordinary
HALF PAGE Rs. **40** ,,
- *For Special positions etc.*

Please write to:

*Manager*

**"BALA"**

MADRAS—4.




అన్ని నొప్పులనూ పోగొట్టే

అందాల బాల

అమృతాంజనము

PRINTED AT THE B. N. K. PRESS, 37, ACHARAPPAN ST. G. T. MADRAS